19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 24 జూలై 2025 పేజీలు : 8


## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సకల సౌకర్యాలు

### -కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** గత భారస ప్రభుత్వం లోనే ప్రభుత్వ పాఠశాల లో చదివే విధ్యర్ధుల కు సకల సౌకర్యలు ఎర్పాటు చేసిందని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలోప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పదవతరగతి విధ్యర్ధులతో కలిసి చిట్ చాట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన విధ్యర్ధుల ను పలు ప్రశ్నలు అడిగారు. పాఠశాల లో అందె డిజిటల్ తరగతులు తదితర అంశాలపై మాట్లాడారు.ఇప్పటి తరం విద్యర్దుల కోసం అనేక సౌకర్యలు ఉన్నయన్నారు. విధ్యర్ధుల తమ లక్ష్యం వెపు వెళ్ళలని సుచనలు చేశారు. అంత కు ముందు ఎమ్మెల్యే సంజయ్ నీ శాలువతో పాఠశాల ఉపాధ్యాయులు సన్మానిం చారు. ప్రదానోపా ధ్యాయులు భుపతి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



- డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్‌తో సోషల్ వెల్ఫేర్ గురుకులాల ఒప్పందం
- గురుకులాల్లో విద్యాప్రమాణాలు పెంచే దిశగా అధ్యాపకులు కృషిచేయాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కుమార్



## ఇకపై గురుకులాల్లో క్వాలిటీ ఫైన్ రైస్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 23 :** ఇకపై రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ విద్యాలయాల్లో క్వాలిటీ ఫైన్ రైస్, అల్యూమిని యం పాత్రలకు బదులు స్టీల్ పాత్రలు వినియోగించునున్నట్లు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయా ల్లో పనిచేస్తున్న జోనల్ అధికా రులు, ప్రిన్సిపల్స్ తో ఒరియంటే షన్ కార్యక్రమం ఎం సి ఎచ్ ఆర్ డి హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించినట్లు, ఈ సందర్బంగా పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా మిషన్ ప్రకృతి పై నిర్వాహకులు అనిల్ కుమార్ శివ ప్రసాద్ రెడ్డి నేత్రత్వంలో ఒప్పందం కుదుర్చు కోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్బంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లోపౌరసర ఫరాల శాఖతో సమన్వయం చేసినాణ్యమైన ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.వసతి గృహాల్లో ఇక నుండి స్టీల్ పాత్రల్లోనే వంట చేయాలని ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చుల అంచ నా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు.గత

-2లో

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ,ల్యాబ్ రికార్డ్స్ ,ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.అనతరం ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి డాక్టర్లు సమయ పాలన పాటించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.రోగులకు డైట్ ఫుడ్ పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాల ని వర్షాకాలం సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా పై అప్రమత్తంగా ఉండాలనీ సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ఆవరణంలో పేషంట్ల గదులను శుభ్రంగా ఉండేలా చూడాలి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లను తొలగించి వెంటనే పండ్ల చెట్లను జామ నిమ్మ వంటివి పెంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రామకృష్ణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### భారీ వర్ష సూచనలు ఉన్నందున

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ అశోక్ కుమార్
- కూలీ పోయే ఇండ్లలో ఉండొద్దు
- చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దు
- విద్యుత్ స్తంభాలతో జాగ్రత్త వహించాలి



**చురకలు ప్రతినిధి జగిత్యాల, జులై, 23:** ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు మండల పరిధిలోని ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉంటు సేవలు అందించాలని సూచించారు. భారీ వర్షాలు దృష్ట ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈరోజు సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాల దృష్ట కడెం ప్రాజెక్టు నుండి గోదావరి నదిలోకి నీళ్లు వదిలి అవకాశం ఉన్నందున గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నది పరివాహక ప్రాంతాల్లో కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు.జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కూలీ పోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలివెళ్లాలని అన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపునీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు సూచనలు చేశారు

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....**

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు

-2లో

## కనీస వేతనం సవరణపై సమీక్ష నిర్వహించిన శ్రీధర్ బాబు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 23.కనీస వేతన సవరణ పై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సమావేశంలో కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత 13 సంవత్సరాలుగా పెరుగుదల లేకుండా ఉండిన కనీస వేతన సవరణ ఎట్టకేలకు చివరి దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన ఒక సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ మరియు ఆయన బృందం రూపొందించిన సవరణ ప్రతిపై కూలంకషంగా చర్చ జరిగింది. కార్మికుల హక్కులు పరిరక్షించబడేలా, మరియు యాజమాన్యాలకు అనవసర భారం తలెత్తకూడదన్న దృక్పథంతో ప్రతి అంశాన్ని సవివరంగా పరిశీలించారు.ఈ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు యాజమాన్య పక్షంగా పాల్గొన్నారు. ఇండస్ట్రీస్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఐఏఎస్, లేబర్ సెక్రటరీ దాన కిషోర్ ఐఏఎస్, లేబర్ కమిషనర్ చంద్రశేఖర్, సంజయ్ జాజు మరియు కనీస వేతన సలహా మండలి సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ , "త్వరలోనే రాష్ట్రంలో కనీస వేతన సవరణ అమల్లోకి రానుంది. ఇది కార్మికుల ఆర్థిక భద్రతకు దోహదపడే నిర్ణయం కానుంది" అని పేర్కొన్నారు.

## బాధితురాలికి 75 వేల ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 23** : ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుంది.ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దుమాల గ్రామానికి చెందిన నీరంక లత కు 75 వేల రూపాయల చెక్కు ను బుధవారం అందజేశారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని గెలిపించుకోవాలి



**శాయంపేట చురకలు** : శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రబారి, చదువు రామచంద్రారెడ్డి, హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు కోరారు. ఒకే పార్టీని నమ్ముకుని పార్టీలు మారకుండా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమైన బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అవకాశవాద రాజకీయాలతో పార్టీలు మారుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకే వెళ్లి డబ్బులు సంపాదించుకోవడమే ముఖ్య కార్యాచరణగా పనిచేస్తున్నటువంటి రాజకీయ ప్రబుద్ధులకు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అదేవిధంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని అదేవిధంగా ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చకుండా ప్రజల్ని మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజులలో బిజెపి అభ్యర్థుల్ని స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, భూతం తిరుపతి, సీనియర్ నాయకులు తాటికొండ రవి కిరణ్, వనం దేవరాజు, ఉప్పు రాజు, లడే శివ, మంద సురేష్, మోత్కూరు సత్యనారాయణ, కొడపాక సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి మేకల సుమన్, కోశాధికారి కుక్కల మహేష్, ఎర్ర రాకేష్ రెడ్డి ,బూతు అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసని నవీన్, వంగల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

### భారీ వర్ష సూచనలు ఉన్నందున

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళ వద్దని, చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండ వద్దు విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని,ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు , వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలని ఎస్పీ సూచించారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరని ఎస్పీ పేర్కొన్నారు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని ఎస్పీ సూచించారు.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.గోదావరి నది పరివాహ గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 నెంబర్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.

# దోపిడీ దొంగల ముఠా అరెస్టు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 23:** దోపిడి దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. జులై 22న జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇందూరి ఈశ్వరయ్యకు తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి ఫోన్ చేసి ఎక్కడ ఉన్నావని తెలుసుకొని, జగిత్యాల పట్టణంలోని బీరయ్యగుడి ప్రాంతానికి రాగా ఇందూరి ఈశ్వరయ్యను బండి శ్రీకాంత్, పాలకుర్తి రాజు, చెట్ల మల్లేశంలు కలిసి బెదిరించి పాలకుర్తి రాజు ఇంటికి తీసుకెళ్లారు. ఇందూరి శంకరయ్యను కొట్టి అతని వద్ద నుండి 12.5 గ్రాముల బంగారం లాక్కోని, రూ.1లక్షను ఫోన్ పే ద్వారా బండి శ్రీకాంత్ తన ఖాతాకు ట్రాన్స్ఫర్ చేయించుకున్నాడు. అనంతరం బండి శ్రీకాంత్, చెట్ల మల్లేశం, ఉల్లెంగుల




సతీష్, బదుసు మురళిలు ఇందూరి ఈశ్వరయ్యను సారంగాపూర్ అటవి ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి ఇంకా డబ్బులు కావాలని లేకపోతే చంపుతామని బెదిరించగా, ఇందూరి ఈశ్వరయ్య నిందితులను తన ఇంటికి తీసుకెళ్లి తన తల్లి మెడలో ఉన్న పుస్తెల తాడును నిందితులకు ఇవ్వగా నిందితులు దానికి నిరాకరించి, పుస్తెల తాడు అమ్మి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిందితులు ఇందూరి ఈశ్వరయ్యను తన బైక్పై కూర్చోబెట్టుకొని జగిత్యాలకు తీసుకవచ్చి ఓ బంగారం దుకాణంలో పుస్తెల తాడు



అమ్మి డబ్బులు తీసుకుంటున్న క్రమంలో ఈశ్వరయ్య బావ తుమ్మనపెల్లి రమేష్ వచ్చి అడ్డుకోని, పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తామని వెళ్తున్న క్రమంలో వారిని నిందితులు మరోసారి బెదిరింపులకు గురి చేశారు. తుమ్మనపెల్లి రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ జులై 23న నిందితులను కారులో ప్రయాణిస్తున్న క్రమంలో నిందుతులైన తరాల శ్రీకాంత్, చెట్ల మల్లేష్, పాలకుర్తి రాజు, బదుసు మురళి, ఉల్లెంగుల సతీష్, ఏలేటి మోహన్రెడ్డి, అన్నారపు రఘు, బండి మధులను పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి 12.5 గ్రాముల బంగారం, 2 కార్లు, 2 బైక్లు, 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించినట్లు తెలిపారు. దోపిడి దొంగల ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, సీఐలు కరుణాకర్, సుధాకర్, ఎస్ఐలు సధాకర్, కుమారస్వామి, సుప్రియ, పోలీస్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించి రివార్డు అందించారు.

### ఇకపై గురుకులాల్లో

# క్వాలిటీ ఫైన్ రైస్,స్టీల్ పాత్రలు

**మొదటి పేజీ తరువాయి...**
ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకోలేదని ఇప్పుడు పరిస్థితి మారిందని, ఉద్యోగుల సమస్యలనున్యాయ పరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, ప్రిన్సి పాల్ల సర్వీస్ మ్యాటర్ కుసంబం దించిన అంశాలను నియమావ ళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గతంలో విద్యార్థులు డార్మెటరీల్లోనే పాఠాలు విని, అక్కడే తిన్న ఘటనలు విన్నప్పుడు ఎంతో బాధ కలిగింది. ఇకపై హాస్టల్లను స్వయంగా పర్యటిస్తానన్నారు. సమస్యలు నేరుగా తెలుసుకుం టానాని మంత్రి తెలిపారు విద్యా ర్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకోసం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా కు ఇప్పటికే సూచనలు చేసిన ట్లు చెప్పారు.ప్రతి హాస్టల్కు 15 రోజులకోసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఈ గురుకులాల్లోనే చదువుకున్న విద్యార్థినే. బాధ్యతలు తెలిసి నవాడినని,విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు.విద్యార్థుల హితాన్ని దృష్టిలో పెట్టుకొని, సబ్జెక్ట్ వారీగా వెనుకబడ్డ వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జోనల్ అధికారులకు, ప్రిన్సిపాల్లకు ఆదేశాలు ఇచ్చారు.డైనింగ్ హాల్స్, మెస్లో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని, వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రం గా ఉంచాలని సంక్షేమ హాస్టళ్లకు అవసరమైన నిధుల కోసం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో మాట్లాడి వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. పరకాల డిగ్రీ కళాశాల తాత్కా లిక మరమ్మత్తులకు అవసర మైన నిధులను ఇన్చార్జి మంత్రితో మాట్లాడి ఆ కలెక్టర్తో సమన్వయం చేసుకొని వీలైనం త త్వరగా పరిష్కరిస్తానన్నారు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల డైట్ చార్జీలు, కాస్మెటిక్ ఛార్జీల పెంపు పై దృష్టి సారించలేదని తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెస్ , కాస్మెటిక్ చార్జిలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు.వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందేయూనిఫాం షూస్,పుస్తకాలు అందేలా చర్య లు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు.సర్వీస్ మేటర్, 010 పద్దు వేతనాలు, హెల్త్ కార్డుల పరిష్కారానికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే మెస్ విషయంలో అందులో జరిగే చిన్నపాటి లోటుపాట్లపై ప్రతిపక్షాలు,సోషల్ మీడియాలో బురద జల్లినా, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# మోడల్ స్కూల్‌లో తెలంగాణ బోనాలు

**-ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** తెలంగాణ సంస్కృతిలో భాగమైన తెలంగాణ పండగలలో ఒకటైన బోనాల పండుగను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మొడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా ఆశడమాసం తెలంగాణ బోనాల పండుగ జరిగింది. ఈసందర్భంగా పాఠశాలను మామిడి అకులతో ముస్తాబు చేసి పండగ వాతవరణం సృష్టించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కళలు, సంస్కృతి సామాజిక సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, బృంద చర్చలు, మొదల అంశాలపైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని, ఇవి విద్యార్థి మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు నరేష్ ,మహేష్ ,రాజేందర్, ఉజ్వల, శ్రీనివాస్,రామ్ ,కుమార్, శంకర్ శివకుమార్, మానస, సునీత విద్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :**

ఇష్టారాజంగా యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇబ్రహీంపట్నం మండలం ఎరువుల సరఫరా పై పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్న ఎరువుల విక్రయాలుకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా వివరాలు పరిశీలించి వారి భూమి వివర ములు తనిఖీ చేశారు. అనతరం కలెక్టర్ ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయలని అధికారులకు ఆదేశించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తప్పని అధికారులకు ఆదేశించారు.అనతరం తహసీల్దార్ కార్యక్రమంలో పలు రికార్డుల ను పరిశీలించి భుభారతి సంబదిత వివరాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, ఇబ్రహీంపట్నం మండల్ తహసీల్దార్ వరప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్, ఎంపిడిఓ రామకృష్ణ, పలుశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ సీటి నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలి



**చురకలు విలేకరి,కోరుట్ల, జులై 23 :** కోరుట్ల మున్సిపల్ ను క్లీన్ సీటి నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఒక మార్పు - అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా సభ్యులు కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ వద్ద అమలులో ఉన్న బయో మైనింగ్ విధానం పై అవగాహన పొందారు. ఇంటి నుండి వచ్చే చెత్తను తడి, పొడి, హానికరంగా వేరు చేయకపోతే కలిగే అనర్థాలు వాటి నిర్వహణలో తగిన జాగ్రత్తలపై మున్సిపల్ అధికారులు వివరించారు. అనంతరం డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్ (డిఆర్ సిసి) ను సందర్శించిన మహిళలు, పొడి చెత్త వర్గీకరణ, రీసైక్లింగ్ కు పంపే విధానం తదితర అంశాలపై సమగ్రమైన అవగాహన పొందారు. తడి చెత్త నుండి ఎరువు తయారీ ప్రక్రియను కూడ వివరించారు. మహిళా సంఘాల సభ్యులు, ఇంటింటికీ తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా శుభ్రమైన నగర నిర్మాణంలో భాగస్వాములవ్వాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ, అకౌంటెంట్ ఆఫీసర్ శివ, రెవెన్యూ ఇన్‌చార్జ్ క్రాంతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, టీ.ఎం.సి శ్రీరామ్, సి.ఓ లు సంధ్య, గంగరాణి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతానందన్ ఆశయాలను కొనసాగించాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 23 :** ప్రముఖ కమ్యూనిస్టు నేత, మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి.ఎస్. అచ్యుతా నందన్ మృతికి సంతాపంగా కోరుట్ల పట్టణంలోని సి. ప్రభాకర్ భవనంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెన్న విశ్వనాథ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జీ. తిరుపతి నాయక్ మాట్లాడుతూ 1940లో వయస్సు 17వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీలో చేరిన వి.ఎస్. అచ్యుతానందన్ అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయన ఏడుసార్లు శాసనసభ్యుడిగా, రెండు సార్లు ప్రతిపక్ష నాయకుడిగా ఒకసారి కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, పరిష్కరించిన సామాజిక సమస్యలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయి అని తెలిపారు. కేరళ రాష్ట్రంలో జరిగిన అనేక ప్రధాన ప్రజా ఉద్యమాలకు అచ్యుతానందన్ నాయకత్వం వహించినందున, ఆయన స్ఫూర్తి కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రేరణగా నిలుస్తుందని, ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రమిస్తూనే ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కోరుట్ల నగర కార్యదర్శి ఎండి ముక్రం,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుతారి రాములు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కుంచం శంకర్,సిపిఎం కోరుట్ల పట్టణ కార్యదర్శి యెల్ల పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఎద్దు మృతి

**-70 వేల నష్టం వాటిల్లిందన్న రైతు చిన్న తుక్కయ్య**



**చురకలు ప్రతినిధి జగిత్యాల జులై (23) :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం వల్లంపెల్లి గ్రామానికి చెందిన రైతు బర్రె చిన్న తుక్కయ్య కు చెందిన ఎద్దు విధ్యుత్ షాక్ తో మృతి చెందినట్లు రైతు పెర్కోన్నారు. అయన తెపిన వివరాలు ఇలా ఉన్నాయి. రైతు తుక్కయ్య గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో ఎడ్ల బండితో వెళ్లి వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామ శివారులోని మాచాపుర్ రోడ్డు వద్ద విద్యుత్ స్తంభం వద్ద షార్ట్ సర్క్యూట్ రావడంతో ఎద్దు ఒక్కసారిగా పడిపోయి ప్రాణం విడిచింది అన్నారు. కాగా ఎద్దు విలువ సుమారు 70 వేలు ఉంటుందన్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు ఆవేదన చెందాడు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జులై 23 :** టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు డబ్బా గ్రామానికి చెందిన నేమురి ప్రమీల కి సీఎం సహాయ నీది చెక్కును అందజేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మాపుర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతన నిర్మాణం చేసె అంగన్వాడి భవన నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ బుధవారం నిర్వహించారు. మహాత్మగాంది జాతియ గ్రామిణ ఉపాధి హామీ నిధులు రుపాయలు12 లక్షల తో పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నోమల లక్ష్మరెడ్డి, కంఠం రమేష్, నేమురి సత్యనారాయణ, జెడి సుమన్, జాజల జగన్ రావు, ఎలేటి చిన్న రెడ్డి,గోఫిడి లక్పతిరెడ్డి, కట్ట అంజయ్య గౌడ్,నోమల రంజిత్, బట్టు రాజశేఖర్,సున్నం సత్యం,ప్రదానోపాధ్యాయులు భుపతి,ఉపాధ్యాయులు అశోక్ ,అంగన్వాడీ టిచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మూలరాంపూర్ హత్య కేసు నిందితుడి రిమాండ్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ములరాంపుర్ గ్రామంలో జులై 09 న భూతగాదాల కారణంగా మూలరాంపూర్ గ్రామానికి చెందిన గూడ గంగాధర్ అతని పెద్దనాన్న కొడుకు, వరుసకు తమ్ముడు అయిన గూడ రవి విచక్షణారహితంగా పారతో దాడి చేయగా అదే రోజున గూడ రవి భార్య అయిన గూడ రజిత ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ హత్యాయత్నం కేసు నమోదు చేయగా 21 న గూడ రవి చికిత్స పొందుతూ మృతి చెందగా అట్టి కేసును మెట్ పల్లి సిఐ వి. అనిల్ కుమార్ హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా బుధవారం నిందితుడు గూడ గంగాధర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ తెలిపారు.

# నకిలీ సర్టిఫికేట్లను తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు

**-వివరాలు వెల్లడించిన కోరుట్ల సీఐ సురేష్ బాబు**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జులై 23 :**

నకిలీ సర్టిఫికేట్ల తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు. బుధవారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని పోచమ్మవాడలో మంత్ర ఆన్లైన్ సెంటర్ నిర్వహకుడు రుద్ర




వేణుగోపాల్ అనే వ్యక్తి నకిలీ సర్టిఫికేట్ల తయారు చేస్తున్నాడని సమాచారం రాగా సిసిఎస్ పోలీసులు ఆన్లైన్ సెంటర్ పై ఆకస్మిక దాడి చేసి 106 నకిలీ సర్టిఫికేట్లు,ఒక కంప్యూటర్,ఒక ప్రింటర్,ఒక లామినేషన్ మిషన్ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడైన రుద్ర వేణుగోపాల్ నకిలీ సర్టిఫికేట్లు తయారు చేసి అవసరమున్న వారికి విక్రయించి డబ్బులు సంపాదించే వాడని, అతని వద్ద నుండి నకిలీ ఎస్సెసీ, ఇంటర్, డిగ్రీ, బీటెక్ సర్టిఫికేట్లు, నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో కృషి చేసిన కోరుట్ల సీఐ సురేష్ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్, ఎస్ఐలు చిరంజీవి, కె. రాజు, కానిస్టేబుళ్లు అఫ్రోజ్, సాజిద్, వినోద్, కమలాకర్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-టీజీఎన్పిడిసీఎల్ ఎస్ఈ సుదర్శనం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 26 :** రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ఈ సుదర్శనం స్పష్టం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని తెలిపారు. తెగిపడిన, వేలాడుతున్న,వదులుగా,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదని, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీ ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ1912 ద్వారా తెలియచేయగలరన్నారు. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెం,వైర్ల వలన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని,ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని,తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచన్నారు. ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా



అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలని కోరారు. ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించాలన్నారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్‌కుగురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరారు ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్‌కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు .షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపుసెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కరెంటు మోటార్లను కాని, పైపులను కాని,ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదన్నారు. వ్యవసాయ పంపుసెట్లను,స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని,ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ.పైపులు మరియు ఫుట్ వాల్వ్ తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చన్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని,అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్‌తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారని,విద్యుత్ కంచెల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని,రైతులు అప్రమతంగా ఉండాలని,ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరారు. విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరన్నారు. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు,ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరు చేయడం,ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమన్నారు. మోటారు రిపేరు అర్హత గల ఎలక్ట్రీషియన్ తో రిపేర్లు చేయించాలని, వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు (జాయింట్స్) లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించాలని, గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు.

# మెట్‌పల్లి క్లబ్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 23 :** మెట్ పల్లి పట్టణంలోని క్లబ్ ప్రాపర్టీని అందులోని కొందరు సభ్యులు దొంగ చాటుగా అమ్మి పెద్ద మొత్తంలో లబ్ధి పొందుతున్నట్టు అందిన సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి స్థానిక మెట్పల్లి క్లబ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు చెందిన వారు సుదీర్ఘకాలం



గా మెట్ పల్లి క్లబ్ లో సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు హాయంలో ఆటవిడుపు కోసం ఏర్పాటుచేసిన మెట్పల్లి క్లబ్ ను అమ్మడానికి, కొనడానికి, ఎవరికీ ఎలాంటి అధికారం లేదని, ఇది ఏ ఒక్కడి సొత్తు కాదని, ఇది పబ్లిక్ ప్రాపర్టీ అని హెచ్చరించారు. ఇందులో సభ్యులమని చెప్పుకునే కొందరు తమ స్వార్ధ బుద్ధితో క్లబ్ ప్రాపర్టీ ని అమ్ముకొని పెద్ద మొత్తంలో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని , కానీ ఎంత మాత్రం వారి ఆటలు సాగనివ్వబోమని, దొంగ చాటుగా ఎవరు అమ్మినా, కొన్నా, అందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మెట్ పల్లి క్లబ్ లో సభ్యత్వం పొందిన అధిక సంఖ్యకులైన ఎంతోమంది సభ్యులు జూదం ఆడడం ద్వారా కుటుంబాలు చిన్న భిన్నం అయి బాధితులుగా దీనమైన బతుకులు వెళ్ళదీస్తున్నారన్నారు. దీనిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకొని మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు జ్యోతక్కల స్మారకార్థం సామాజిక సేవలో భాగంగా ఈ ప్రాపర్టీని ప్రజా అవసరార్థం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, నాయకులు ఎండి రైసుద్దీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్ ,పట్టణ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, లతీఫ్, గణేష్, ఎల్లేష్, షరిపోద్దీన్, కాసిఫ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

**-మెట్‌పల్లి మున్సిపాలిటీ**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూలై 23 :** ఒక మార్పు – అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని 9వ వార్డులో మరియు 20వ వార్డులో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించినారు. కమిషనర్ టి మోహన్ మాట్లాడు తూ 9వ వార్డులో మరియు 20వ వార్డులో మురికి కాలువల వెంబడ పిచ్చి గడ్డి పెరిగిపోయినందున ఆ గడ్డిని తొలగిస్తున్నామని మురికి కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందని ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వర్షపు నీరు ఆగకుండా చూసుకోవాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ రెస్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఏ ఆధ్వర్యంలో అమ్మవార్లకు మొక్కులు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూలై 23 :** ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆషాడ మాసం చివరి రోజున పట్టణంలోని మహాలక్ష్మి అమ్మ, ఐదు చేతుల పోచమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు యూత్ సభ్యులు అమ్మవార్లకు ఈ యాటలు కోసి నైవేద్యం సమర్పించారు. సంవత్సంమంతా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలను ఏ వ్యాధి బాధలు లేకుండా కాపాడాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బిట్లుగు కార్తీక్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి సోగాల అంజి, ఉపాధ్యక్షులు వాల్గోట్ నరేష్, చిట్యాల అరుణ్, కోశాధికారి కమటం భరత్, గౌరవ సలహాదారు సిర గంగాధర్, సహాయ కార్యదర్శి అల్లకట్టు సత్యనారాయణ, బిజెపి కిషన్ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్, ఆర్ఎన్ ఇన్స్టిట్యూట్ అధినేత రాంపల్లి నాగేశ్వర్, ముద్దుల చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 23 :** మెట్ పల్లి మండలంలోని బండలింగాపూర్,వెల్లుల్ల గ్రామానికి చెందిన నాగేల్లి వెంకన్న యాదవ్, మాదాస్తు రాజు,నాగులపల్లి గంగారెడ్డి, వేముల రజిత ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలుపుతూ కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు వైసీ ఏంపీపి పోతుగంటి రాజేందర్ గౌడ్,తాజా మాజీ ఎంపిటిసి అంకం స్వప్న శంకర్,ఎంపిటిసి పాక లత నర్సయ్య, నాయకులు గోపు మురళి,భూమారెడ్డి,పిట్ట నాగార్జున గౌడ్, కురుమ శెట్టి వెంకట నరసయ్య, నాగలి గణేష్,మల్లేష్,జక్కుల మల్లయ్య తదితరులున్నారు.

# పదవిపై వ్యామోహం లేదు ప్రజల బాగోగులే ముఖ్యం

## -తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 23 :** పదవి కన్నా ప్రజల బాగోగులు ముఖ్యమని రామగిరి మండలం ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి బోర్ మంజూరు చెసిన సింగరేణి,విషయం ఏమనగా, పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో మంచినీటి అవస్థలు ఎక్కువగా ఉండడంతో, గ్రామానికి బోర్ కావాలని తెలంగాణా ఐటి మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ముస్త్యాల గ్రామ తాజా, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అడిగిన వెంటనే మంత్రి శ్రీధర్ బాబు ఆర్ జీ 1 సింగరేని జి ఎం కి కి ఆదేశాలు జారీ చేయడంతో జి ఎం వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయడం జరిగింది. ముస్త్యాల గ్రామం లో మాల వాడలో బోర్ వేయించడం జరిగింది. గ్రామ పరిస్థితి చూసి అడిగిన వెంటనే బోరు మంజూరు చేసిన మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఆర్ జీ 1 జి ఎం లలిత్ కుమార్ కి సివిల్ డిపార్ట్ మెంట్. వరప్రసాద్ కి , వసంత్ కుమార్ , రవి కు , గ్రామ ప్రజల తరపున తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అద్యక్షులు సుందిళ్ల కృష్ణ, గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ రక్షిత్,మొగిలి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి)జూలై 23 :** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ని జండా చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో జాతీయ ఓబీసీ మహాసభ గోడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ అఖిల భారతీయ జాతీయ ఓబీసీ మహాసభ గోవాలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో గోవా యూనివర్సిటీ దగ్గర ఓబీసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్న ఓబీసీ మహాసభ విజయవంతం చేయాలని 42% అసెంబ్లీలో కేంద్రానికి తీర్మానం చేసి పంపిన తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్ చేస్తూ మరి ఈ యొక్క జాతీయ ఓబిసి మహాసభలో అనేక తీర్మానాలు తీర్మానాలు బీసీల గురించి అనేక విషయాలు చర్చకు వస్తే గనుక మనకు ఇంకా మరింత బీసీ సమాజం పట్ల అవగాహనలో ప్రముఖులు ఈ యొక్క కార్యక్రమంలో సూచనలు చేస్తారు కాబట్టి ఆ యొక్క విజ్ఞానాన్ని మనం పంచుకోవాలని కోరుతూ మహాసభ విజయవంతం చేయాలని ప్రతి ఒక్క బీసీ బిడ్డకు ఉద్యమాలు వందనాలు తెలుపుతూ ఈ యొక్క కార్యక్రమంలో రచయితల కళాకారుల అధ్యక్షుడు భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర కార్యదర్శి కన్నా రమేష్ బీసీ సంఘం సీనియర్ నాయకులు రామ్మూర్తి ,బీసీ మేర సంఘం జిల్లా నాయకులు చంద్రమౌళి ,సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కమాన్ పూర్ అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ,పెద్దపెల్లి అధ్యక్షులు కలవేన రవి ముదిరాజ్, కార్యదర్శి భూమన్న కుమార్, సుల్తానాబాద్ అధ్యక్షులు అస రి రాజయ్య, ధర్మారం అధ్యక్షుడు కొండయ్య, కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు సారయ్య ,బిసి జిల్లా నాయకులు మిట్టపల్లి శీను, బొంగాని వెంకటేష్ ,శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచిర్యాంకులు తెచ్చుకోవాలి

## -కలెక్టర్ కోయ శ్రీహర్ష



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 23 :** ప్రతి విద్యార్థి పదవ తరగతిలో శ్రద్ధగా చదివి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ బోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గణిత ప్రయోగశాల,పాఠశాల గ్రంథాలయ ములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు.కమాన్ పూర్ మండల సందర్శనలో భాగంగా,బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, భవిత కేంద్రం, మరియు ఉన్నత పాఠశాలలను సందర్శించి, ఆవరణలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షిం చారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ..ఐఎఫ్పి ప్యానల్ ద్వారా ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి,జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని హితవు పలికారు. ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాల మరియు పాఠశాల గ్రంథాలయములను ప్రారంభించారు.గణిత ప్రయోగశాలలోని వివిధ పరికరాల పనితీరును, వాటి ప్రాముఖ్యతను.. గణిత ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొని ప్రశంసించారు. గ్రంథాలయమును సందర్శించి ,వివిధ రకాల పుస్తకాలను గమనించి, గ్రంథాలయ ఆధునికీకరణ కోసం లేటెస్ట్ బుక్స్ పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలోకమాన్ పూర్ మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు ఇల్లం దుల విజయ్ కుమార్ గణిత ఉపాధ్యా యులు మల్లేశ్వర్‌రావు,తెలుగు ఉపాధ్యా యులు,భరత్ కుమార్,రమేష్, రాజేశ్వర్ రావు, సతీష్, శంకర్, రజనివందన, రజిత కుమారి, నంబయ్య, ఖలీక్, రేణుక, స్రవంతి, ఈశ్వరయ్య,లు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే చాడ

**చురకలు విలేఖరి చిగురు మామిడి జూలై 23 :** రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని, సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డితో పాటు సీపీఐ జిల్లా నాయకులు సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని గ్రామాల నుండి భీమదేవర పల్లి మండలం వరకు వరద కాలువ ప్యాకేజీ 3 లో నిలిచిపోయిన పనులను పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి విన్నవించారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంట జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ తదితరులున్నారు.

# ఆకాశవాణి అభిమాని గట్ల వెంకటేష్

## -నేడు ప్రపంచ ప్రసార జాతీయ దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 23 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన గట్ల వెంకటేష్ ఆకాశవాణి అభిమాని అనేదానికి సంకోచం లేదు.చేసేది టైలర్ వృత్తి అయిన నిత్యం రేడియోలో పాటలు వార్తలు వ్యవసాయ వార్తలు వంటి వినడం ఆయన హాబి. ఇప్పటికి కూడా రోజు వారీగా ఆయన ఆకాశవాణిలో వచ్చే వివిధ కార్యక్రమాలను తూచా తప్పకుండా వింటుంటాడు. గతంలో టీవీ లేని సమయంలో అందరూ రేడియో పై ఆధారపడి వినేవారు. నేడు టీవీలు వచ్చిన ఆయన మాత్రం నిత్యం ఆకాశవాణిలో రైతుల సమాచారం మార్కెట్ ధరలు ఆరోగ్య సలహాలు జానపద గీతాలు వంటి వాటిని వినడం జరుగుతుంది. ఆయన ఇటీవలే హైదరాబాదులోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో అడవి రాజబాబు అభినందన సభలో తెలుగు రాష్ట్రాల శ్రోతలు పాల్గొన్నారు. అడవి రాజబాబు ఆకాశవాణిలో 33 సంవత్సరాల పాటు పనిచేసి పలువురి మనల్ని పొందారు.ఈ కార్యక్రమానికి వెళ్లిన గట్ల వెంకటేష్ ను మరియు కొందరిని ఆకాశవాణి ప్రియులను ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే బుధవారం రోజున జాతీయ ప్రసార దినోత్సవం సందర్భంగా ఆయన సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సకాలంలో పంచాయతీ ఆపరేటర్ల జీతాలు చెల్లించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 23 :** తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖలో పనిచేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్ల జీతాలు సకాలంలో చెల్లించాలి అని ఎంపీడీవో గంగాలలితకు ఆపరేటర్లు శ్రీనివాస్ ,సుమన్, బుధవారం వినతిపత్రం సమర్పించారు. గత నాలుగు సంవత్సరాల నుండి నెలసరి వేతనం 22,750 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని ఇట్టి తాగడంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించే క్రమంలో నెలసరి వేతనం 19500 మాత్రమే చెల్లించడం జరిగిందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కాగా తమ జీతాలు గ్రీన్ చాపల ద్వారా సకాలంలో చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కావున ఏప్రిల్ మే మరియు జూన్ పెండింగ్ వేతనాలు 3250 తక్కువగా ఉన్నవని వాటిని వెంటనే చెల్లించేలా చూడాలని కోరారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా ఖాతాల్లో నేరుగా అమౌంట్ జమ చేయాలని వారు కోరారు.

# సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూలై 23 :** పట్టణం లోని బంగారం మరియు వెండి వ్యాపారస్తుల అందరి తో ఈ రోజు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పట్టణంలో దొంగతనాలు మరియు నేరాలు నివారించుటలో భాగంగా సి ఐ వి అనిల్ కుమార్, ఎస్ ఐకిరణ్ కుమార్ అందరి భాగస్వామ్యంతో పట్టణం లోని బంగారం షాప్ మరియు పరిసర ప్రాంతాలన్నీ అత్యాధునిక సి సి కేమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. దీనికి వ్యాపారస్తులందరు అత్యాధునిక సి సి కేమారాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బంగారం షాప్ ల వర్తక సంఘం అద్యక్షుడు బెజ్జారపు నవీన్ కుమార్ మరియు వారి సంఘం సభ్యులు 50 మంది వరకు పాల్గొన్నారు.

# సబ్బితం జలపాతం అభివృద్ధికి 6 కోట్లు మంజూరు

**-సబ్బితం పర్యాటకులకు తీరనున్న కష్టాలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 23 :** పెద్దపల్లి నియోజకవర్గం లోని సబ్బితం గట్టు సింగారం గ్రామం లోని జలపాతం అభివృద్ధికి పర్యాటక శాఖ రూ.6 కోట్లు మంజూరు చేసిందని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి శాసన సభ్యులుగా ఎన్నికైన తర్వాత సబ్బితం జలపాతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పరచడానికి ఆ జలపాతాన్ని సందర్శించి ఎమ్మెల్యే అధికారులతో కలిసి కలియ తిరిగారు. ఆ క్రమంలో సబ్బితం జలపాతం వద్ద పర్యాటకులు పడుతున్న ఇక్కట్లను తీర్చడానికి గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు నిధులు మంజూరు చేయమని ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దానికి అను గుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ?6 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. గతంలో ఎంతో మంది ఎందరో ప్రజా ప్రతినిధులు సబ్బితం జలపాతాన్ని సందర్శించి దానిని అభివృద్ధి చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడిపారని ఎమ్మెల్యే విజయరమణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో సబ్బితం గట్టు సింగారం జలపాత అభివృద్ధి కోసం 6 కోట్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి మరియు నిధులు మంజూరుకు సహకరించిన జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణరావు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి


**-మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత**



**చురకలు విలేకరి, రాయికల్, జులై 23 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని 32 గ్రామాల్లోని 14 ఎంపీటీసీ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలతో అల్లీపూర్,రాయికల్ పట్టణం, ఒడ్డెలింగాపూర్ గ్రామాల క్లస్టర్లుగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కె.సి.ఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లి ప్రజల మద్దతూ కోరలని సూచించారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుచరిస్తున్న ప్రజ వ్యతిరేక చర్యలను ఎక్కడిక్కడ ఎండగట్టలాని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో మోజార్టీ జడ్పిటిసి,ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ ,కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, సింగిల్ విండో ఛైర్మన్ రాజలింగం,మాజీ ఎఎంసీ ఛైర్మన్లు ఉదయశ్రీ ,రాణి సాయికుమార్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు,మాజీ ప్రజా ప్రతినిధులు లావు చాప్ల రాజేష్,రాజేందర్ గౌడ్, మందుల శ్రీను,సాయి కుమార్,మహేష్ గౌడ్, కన్నక మహేందర్,రాజేష్, నాయకులు జోగిని పెల్లి తిరుపతి గౌడ్, మోర వెంకటేశ్వర్లు,అనుమల్ల మహేష్, సత్యం గౌడ్, ప్రశాంత్ రావు,జానా గంగాధర్,శ్రీరాముల సత్యనారాయణ, రమాపతిరావు,రఘునాథ్, సురతాని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొంగల కోసం పోలీసుల ముమ్మరంగా గాలింపు

**చురకలు విలేకరి బీర్ పూర్ జులై 23 :** బీర్పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన సూరారపు గంగయ్య 80 సంవత్సరాలు, తన భార్యతో కలిసి ఊరు చివరన ఉన్న తన ఇంట్లో నివసిస్తున్నాడు. తేదీ 23 -7- 2025 బుధవారం తెల్లవారుజామున.3 గంటల కు గుర్తు తెలియని ఇద్దరు దొంగలు ఇంటి వెనకాల ఉన్న తలుపులను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి తన భార్య యొక్క అభరణాలను ఎత్తుకు పోవడానికి ప్రయత్నించగా.గంగయ్య ప్రతిఘటనతో దొంగలు వారితో తెచ్చుకున్న పదునైన ఆయుధంతో గంగయ్య తొడపై గాయపరచి గంగయ్య భార్య దగ్గర ఉన్న ఆభరణాలు కుత్తి కట్టు. ఒక తులం, ముక్కుపుడక. ఒక గ్రాము, ఆమె చేతులకు ఉన్న వెండి కడియాలు 40తులాలు.మరియు ఆమె యొక్క సెల్ ఫోను లను బలవంతంగా లాక్కొని ఇంటి వెనకాల నుంచి పారి పోయారు.దొంగలు నల్లని దుస్తులతో శరీరం మొత్తం కప్పుకొని ముసుకు ధరించి బూట్లు వేసుకొని ఉన్నారని గంగయ్య తెలిపారు. డాగ్ స్క్వాడ్ టీం తో నేర స్థలాన్ని తనిఖీ చేసి కొన్ని వివరాలు సేకరించారు. వేలిముద్రల పరిశీలన టీం కూడా నేర స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. పోలీసు వారు వివరాలు నమోదు చేసుకొని పలు బృందాలుగా ఏర్పడి ఆ ఇద్దరు దొంగల కోసం గాలింపు చేస్తున్నారు. ఇట్టి నేరస్థలాన్ని జగిత్యాల డిఎస్పి రఘు చందర్,జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ పరిశీలించి వివరాలు సేకరించి బృందాలను సమన్వయపరుస్తూ దొంగల కోసం గాలిస్తున్నారు.



# యాంటీ డ్రగ్ అవగాహన వాలీబాల్ టోర్నమెంట్

**చురకలు విలేకరి, కోరుట్ల, జూలై 23 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డి.ఎస్.పి. ఏ .రాములు పర్యవేక్షణలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు నేతృత్వంలో ఆంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో సర్కిల్ ఎస్ఐలు ఎమ్.చిరంజీవి, జి. నవీన్ కుమార్,ఎమ్.శ్రీధర్ రెడ్డి ఆధ్వ ర్యంలో మండల స్థాయి వాలీబాల్ క్రీడా కారులు పాల్గొన్నారు. ఈ టోర్నీలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుచుకున్న జట్లకు విజేతల బహు మతులు అందజేశారు. క్రీడల ద్వారా యువతను మత్తుపదార్థాల నుంచి దూరంగా ఉంచడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించబడిందని, గంజాయి, డ్రగ్స్ వంటివాటిపై అవగా హన పెంచే కార్యక్రమాల్లో క్రీడాకారులు రోల్ మోడల్స్‌గా ఉండాలని సి ఐ. బి. సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భం గా కార్యక్రమానికి సహకరించిన సీనియర్ పి ఈ టి గంగాధర్ , లక్ష్మీనారాయణ, ఇతర శిక్షకులు సీనియర్ క్రీడాకారుడు బారీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## బిజెపి స్టేట్ చీఫ్‌ను కలసిన అనంతరెడ్డి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 23 :** భారతీయ జనతా పార్టీ స్టేట్ చీఫ్ ఎన్ రామచందర్ రావును బుధవారం హైదరాబాదులో ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, ట్రస్మా తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులు, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బిజెపి అధ్యక్షులుగా నియామకమైన రామచందర్ రావు ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో కాసేపు తెలంగాణలో విద్యా విధానంపై చర్చించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న జాతీయ విద్యా విధానంపై కూడా ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ నర్సిరెడ్డి, రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ చింతల రామచందర్, మెంగని తిరుపతి స్వామిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రైతు పంటకు సరిపడా యూరియా మాత్రమే అందించాలి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జులై 23 :** ప్రస్తుత వర్షాకాల సీజన్ లో రైతుల పంటకు సరిపడా యూరియానీ మాత్రమే అందించాలని అధిక మొత్తంలో యూరియా పంపిణీ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మెట్లచిట్టపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఎరువుల సరఫరా పై ఆకస్మిక తనిఖీ జరిపారు. ఈ మేరకు సహకార సంఘం నిర్వహిస్తున్న ఎరువుల విక్రయాలు దానికి సంబందించిన రికార్డులను తనిఖీ చేసి ప్రతి రైతుకు ఎంత మొత్తంలో యూరియా బస్తాలు అందిస్తున్నారు వారికి భూమి ఎంత మొత్తంలో ఉందని రికార్డు వివరాలను పరిశీలించారు. అనంతరం ప్రస్తుత పంటకు అవసరమైన యూరియా మాత్రమే రైతులకు సరఫరా చేయాలని భూమికి మించి ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసిన యెడల సొసైటీ సిబ్బంది మరియు వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ సహకార అధికారి మనోజ్,కోరుట్ల ఏడిఏ రమేష్, మండల వ్యవసాయ అధికారి దీపిక, సహకార సంఘ చైర్మన్ నవీన్ రెడ్డి,సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బాక్సింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 23 :** తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలకు జగిత్యాల విద్యార్థులు ఎంపికైనట్లు జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పాదం మహేందర్ ,గువ్వ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 25,26,27 తేదీలలో షేక్ పెట్ మున్సిపల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఎంపిక పోటీలు జరగగా జిల్లాకు చెందిన దుగ్యాల రాఘవ్ రావు,పాదం హర్షిత్ పటేల్, స్వరాలి, మోక్షత,విద్యాధీప్,సాయి,అక్షయ్ వర్ధన్,రిశ్వంత్,శశాంక్ ఎంపికయ్యారని తెలిపారు. వీరిని జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు సాగర్,అరుణ్,మహిపాల్,నరేష్, కోచ్ లు వంశీకృష్ణ,నవీన్ లు అభినందించారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**-మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి మహర్దశ**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 23 :** మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జగిత్యాల డిపో వారి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలు 6680కోట్ల ప్రయాణ ఛార్జీలు అదా చేసుకున్న సందర్భంగా కొత్త బస్టాండ్ లో ఘనంగా నిర్వహించిన సంబురాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగిం చుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకం ద్వారా బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీకి మహర్దశ వచ్చిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి మంచి పేరు లభిస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం లో భాగంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం కల్పన, హైర్ బస్ అసోసియేషన్ సభ్యులు, ఆర్టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులకు కౌన్సిలింగ్



**చురకలు విలేకరి,జగిత్యాల,జులై 23 :** కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కారుణ్య నియామకంపై మెడికల్ ఇన్ వాలిడేషన్ పై ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటున్న వారికి తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు జిల్లాలోని జగిత్యాల పట్టణం,ధర్మపురి, సారంగపూర్, భీమారం, కోరుట్ల, మెట్ పల్లి, మండలాలకు చెందిన ఆ కొడుకులను ఆ వృద్ధ తల్లిదండ్రుల,వారి కుటుంబ సభ్యుల అభ్యర్థనపై పిలిపించి వయో వృద్ధుల చట్టం, కారుణ్య,మెడికల్ ఇన్ వాలిడేషన్ రూల్స్ పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కౌన్సెలింగ్ లో జగిత్యాల పట్టణము కు చెంది వరంగల్‌లో పనిచేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగులు జనమంచిల వెంకటేశ్వర్లు,నిజామాబాద్‌లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన లక్కంటి ప్రకాష్ లకు,నిజామాబాద్ జిల్లాలో ఉద్యోగం చేస్తున్న వల్లంకి సురేష్,మెట్‌పల్లి మండల కేంద్రానికి చెంది కరీంనగర్ లో ఉద్యోగం చేస్తున్న గుప్పిడి నాగార్జున,కోరుట్ల మండల కేంద్రానికి చెంది వరంగల్ లో ఉద్యోగం చేస్తున్న బత్తుల రమేష్‌లు ఉన్నారు.కన్న కొడుకులు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని, కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని,కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్,ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చారు.ఈ కౌన్సిలింగ్ అనంతరం ఆ తల్లిదండ్రులకు, కొడుకులకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తరపున బోజన సౌకర్యం కల్పించారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తో పాటు ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,పి.హన్మంత రెడ్డి,వెల్ముల ప్రకాష్ రావు,పి. ఆశోక్ రావు, విఠల్, ఎం.డి.యాకూబ్, కరుణ,విజయలక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

# రిక్షా మరమ్మత్తుకు ఆర్థిక సాయం



**చురకలు విలేకరి, ధర్మపురి,జులై 23 :** ధర్మపురి పట్టణానికి చెందిన బెక్కం లింగయ్య, రిక్షా నడుపుకుంటూ దానితో వచ్చిన సంపాదనతో తన కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తుండగా ప్రమాదవశాత్తు రిక్షా నడుపుకోలేని స్థితిలో దెబ్బతినిపోయి పాడైపోయి జీవనోపాధికి చాలా ఇబ్బంది అవుతుందని పట్టణ బీజేపీ నాయకులకు తెలుపగ బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు రిక్షాకు సంబంధించిన అన్ని రిపేర్లు చేపించుకోవడానికి అయ్యే ఆర్థిక సహాయం అందించగా బుధవారం బెక్కం లింగయ్య వారి కుటుంబ సభ్యులకు బీజేపీ నాయకులు అందజేశారు. పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, సీనియర్ నాయకులు బెజ్జారపు లవన్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాసు సత్యనారాయణ, కార్య దర్శి బొమ్మ కంటి రాకేష్, బొల్లారపు ఈశ్వర్ , పట్టణ ఉపాధ్యక్షులు మధు, కళకోట రాజు తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 23 :** ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ముస్కు విశాల్ తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ వారు మెట్ పల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో 16 సంవత్సరాల విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సంపాదించి, ఆగస్టు 3వ తేదీన హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్ అటుకుల స్వప్న మరియు ఉపాధ్యాయులు విశాల్ ను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ముసుకు విశాలుకు స్పైక్ షూ ను ప్రధానోపాధ్యాయులు అందజేశారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై 23 :** ఉద్యోగ, ఉపాధ్యాయుల సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం రాయికల్ మండలం ఇటిక్యాల, బోర్నపల్లి, చింతలూరు,వడ్డే లింగాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించి, హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలన్నారు. సీపీస్ ఉపాధ్యాయుల డిఎ బాకాయలు ప్రతి నెల చెలించాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై 23 :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 148 మందిని పరీక్షించి అవసరమైన వారికి రక్త, మూత్ర పరీక్షలు చేసి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వర్షాకాలం బావి మోటార్లలో కొత్తనీరు వస్తుందని నేరుగా నీళ్లు తాగకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు.పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.బిపి,షుగర్ వ్యాధులను అదుపులో ఉంచేందుకు మందులు వాడుకుంటూ ప్రతిరోజు దిన చర్యలో వాకింగ్ తప్పనిసరి చేసుకోవాలని అన్నారు. వర్షకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత,ఆర్ఎంపీలు చిట్యాల మహేందర్,సోమ సత్తయ్య,కరోబార్ ప్రశాంత్,నాయకులు వెంకటేష్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 23 :** రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాల కారణంగా గోదావరి నది పరివాహక ప్రాంత గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ కోరారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రాకూడదని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్థంభాలకి, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనదారులు రోడ్డు మీద అత్యంత వేగంగా ప్రయాణించరాదని,రోడ్డు మీద నిలువ ఉన్న నీటి యొక్క లోతును గమనించి ప్రయాణించగలరన్నారు.అజాగ్రత్తగా కల్వర్టులు దాటే ప్రయత్నం చేయరాదని చేపలు పట్టుటకు, పశువులను మేపడానికి బయటకి వెళ్ళరాదని ముఖ్యంగా గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం సమయంలో చెట్ల కింద ఉండడం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని, చెట్ల కింద ఉండరాదని,రైతులు వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్ళినప్పుడు కరెంటు మోటర్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు.శిథిలావస్థలోఉన్న ఇండ్లలో ఉండకూడదని అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించగలరని ఎస్ఐ కోరారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

**-విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 23 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ హాస్టళ్లను సందర్శిస్తున్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తు న్నామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలోని దుకాణాలను అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భగత్ నగర్లో కేటాయించిన కమ్యూనిటీ భవన నిర్మాణ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించా లని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని, కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం, నిరుద్యోగ యువతకు శిక్షణ,ఉపాధి పొందేందుకు రుణాలు ఇవ్వాలని సభ్యులకు కోరారు. ఈ అంశాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. సిపిగౌస్ ఆలం మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్,చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు,విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆరెల్లి రాములు, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ఏసిపిలు వెంకటస్వామి, శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమి టీ సభ్యులు మేడిమహేష్,తడ గొండ నర్సింబాబు, ఎలుక ఆంజనేయులు పాల్గొన్నారు.

# నేటి విద్యాసంస్థల బందు విజయవంతం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 23 :** పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలిని హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు ధ్యాగం విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రం లోని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంధు విజయవంతం అయ్యింది. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న పిలుపునిచ్చిన విద్యాసంస్థల బందు విజయవంతం అయిందని అన్నారు సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ధ్యాగం విష్ణ వర్ధన్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బకాయి ఉన్న 8 వేలకోట్ల విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి కావున హాస్టల్ విద్యార్థులకు మేస్చార్జులు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అలకుంట కృష్ణ మధు మిట్టపల్లి ప్రతాప్ అలకుంట మధు శివరాత్రి రాకేష్ అలకుంట వెంకటేష్ గోకులకొండ రవి తేజ మిట్టపల్లి సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 23 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. శ్రీలత, కమీషనర్కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ సాయుధదళ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తనిఖీలో భాగంగా కమీషనర్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందు పరచాలని సూచించారు. అనంతరం, కమీషనర్ మహిళా పోలీస్ స్టేషన్లోని "షీ టీం" కార్యాలయాన్ని సందర్శించి,వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసు కున్నారు. వారి రికార్డులను పరిశీలించారు. భరోసా సెంటర్ సభ్యులతో కూడా మాట్లాడి, ఇటీవల వారు సేవలు అందించిన కేసుల వివరాలను, అలాగే "భూమిక" ద్వారా బాధితులకు అందించే కౌన్సిలింగ్ వివరాలను తెలుసుకున్నారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన



తప్పనిసరని ఈ సందర్భంగా నూతన కానిస్టేబుళ్లకు కమీషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటెనెన్స్, పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేసిన పోలీస్ కమీషనర్, ఇన్స్పెక్టర్ పి. శ్రీలతతో పాటు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సైలు డి. మనీషా, సిహెచ్ రాజన్నతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఎస్సై కొట్టే ప్రసాద్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 23 :** ప్రతి వాహనా దారుడు వాహనాలు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కొట్టి ప్రసాద్ అన్నారు. బుధవారం పెద్దపల్లిబి మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ ఆదివారహ కమాన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అదే దారి గుండా పలువురు బీహార్ కు చెందిన నాటు వేసేందుకు వస్తున్న కూలీలను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడి నుండి వస్తున్నారని ఎక్కడికి వెళ్తున్నారని వారి నుండి పూర్తి బయోడేటా అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి వాహన దారుడు డాక్యుమెంట్లను కలిగి ఉండా లని అన్నారు. ప్రతి వాహనదారునికి లైసెన్సు మరియు ఇన్సూరెన్స్ తప్ప కుండా తీసుకోవాలని అన్నారు. మద్యం తాగి వాహనాలను అడిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ ఎస్ ఐ రహీం, సిబ్బంది దాసి సతీష్ ,శంకర్, పసియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టుపై

# కల్వకుంట్ల సంజయ్ క్లాస్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (23) :**

కాళేశ్వరం ప్రాజెక్టు పై జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నాయకులకు కొంత సేపు క్లాస్ ఇచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించిన అనంతరం. గంగనాల అయకట్టు కు నీటి విడుదల చేయించాలని వచ్చిన రైతులు ,నాయకులకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వచ్చే నిరు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి ఎలా చేరుతోందో,నీటిని మళ్లి గోదావరి నదిలోకీ నీటిని ఎలా వదిలితే రైతులకు సాగునీటికి ఎలా ఉపయోగించాలనే అంశంపై నాయకులకు ,రైతులకు క్లుప్తంగా అర్థమయ్యే రీతిలో మ్యాప్ వేసి మరి క్లాస్ ఇచ్చారు. ఆసక్తిగా నాయకులు, రైతులు తిలకించారు.

### రెచ్చగొట్టేలా

# పోస్టులు పెడితే నేరుగా జైలుకే

**-గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్ ప్రసాద్ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జూలై 23 :** సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు అన్నారు. ఇందులో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ పోలీస్ కమీషనరేట్ లో ఏర్పాటు చేయడం జరిగింది అని ప్రసాదరావు తెలిపారు. ట్విటర్, ఫేస్బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్గా చేసుకుని కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు అని తెలిపారు. ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే




అవకాశం ఉంది. అదేవిధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని పోలీసులు సూచిస్తుందని తెలిపారు. 24 %ఇ%7 నిరంతరం సోషల్ మీడియా పోస్ట్ లపై నిరంతరం నిఘా ఉండనుంది రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా, మత ఘర్షణల కలిగేలాగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా, సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్దపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియా లో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టేవారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000 ప్రకారం చర్యలు తప్పవని సిఐ ప్రసాదరావు హెచ్చరించారు.